కథ




శారదా అశోకవర్ధన్

“ఎక్కడికీ ఏదో ముస్తాబవుతున్నావ్?” సడన్‌గా వెనకనుంచి  భుజాల మీద చెయ్యి వేసి అడుగుతూన్న దినేష్‌ని చూసి ఉలిక్కి పడింది లావణ్య. “ఎందుకంత ఉలిక్కి పడ్డావ్?” అడిగాడు దినేష్ ఆమె కళ్ళల్లోకి చూస్తూ.

“ఎందుకంటావేంటి? అలా సడన్‌గా భుజాలమీద వెనక నుంచొచ్చి చేతులు వేస్తే భయమెయ్యదేంటి?” అంది బుంగమూతి పెట్టి లావణ్య.

“ఆఁ... హాఁ... అలా ఎవరమ్మా వొచ్చి నీ మీద అంత చనువుగా చేతులు వేసేది నేను తప్ప.., అందులోనూ ఈ వేళప్పుడు” అన్నాడు తదేకంగా ఆమెనే చూస్తూ, దగ్గరకి లాక్కుంటూ.....

## పర్యావరణ శాస్త్రవేత్త, రాజకీయ కార్యకర్త

# సునీతా నాయం

ఢిల్లీ ప్రభుత్వాన్ని సిఎన్‌జి బస్‌లు వినియోగించేలా చేయడంలోను, తీపి, శీతల పానీయాల సేవన వెనుక గల చేదు నిజాలను ప్రభుత్వానికి వినిపించడంలో సునీతానాయర్ విజయం సాధించారు. అస్తవ్యస్త వ్యవస్థను తీర్చిదిద్దడానికి వ్రేళ్ళు కదిలించటానికి ఆమె కృషి ప్రశంసనీయం.

'పద్మశ్రీ' బిరుదు గ్రహీత అయిన నాయర్‌కు 2005లో స్టాక్ హోమ్ వాటర్‌ప్రైజ్ వచ్చింది. "డౌన్ టు ఎర్త్" పత్రికకు ఈ 'డౌన్ టు ఎర్త్' మేడమ్ ఎడిటర్ కూడా.

ప్రజలను చైతన్యవరచి, అధికార యంత్రాంగాన్ని కదిలించి,సాంప్రదాయిక రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ను ఆమె ఆవిష్కరించారు.



"అబ్బ... ఒదులు దినేష్.." అంటూ చేతులు విదిలించుకుంటూ అంది లావణ్య..."

"ఇంతకీ... ఇప్పుడెందుకు సింగారించుకుంటున్నట్టో చెప్పలేదు" బుగ్గ గిల్లుతూ అన్నాడు.

"అబ్బా.... ఏంటిది దినేష్? అయినా నువ్వు ఆఫీసుకు వెళ్ళలేదా?" అడిగింది.

"ఏం? నేను ఆఫీసుకి వెళ్ళుంటాను. ఇంకా రాను అని ఎక్కడికో సింగారించుకుని ప్రయాణమవుతున్నావ్.... ఎక్కడికి?" అడిగాడు.

"ఏం సింగారించుకున్నాను. పక్కింటావిడ కోడలు శ్రావణమంగళవారం నోము నోచుకుందట, వాయనం తీసుకెళ్ళమని పేరంటానికి పిలిచింది" అంది దినేష్ మొహంలోకి చూస్తూ.

"పక్కింట్లో పేరంటానికి ఇంత ముస్తాబవ్వాలా? కళ్లకి తీర్చిదిద్దుకుంటూ కాటుక, ఇంతమంచి ఎర్రని బెనారస్ చీరా, నెక్లెసూ"...

"దినేష్ ! గట్టిగా అరిచింది లావణ్య. ఆమె కళ్లు రక్తం చిందినట్టు ఎర్రబడ్డాయి.

"ఎందుకలా పీక తెగిన మేకలా అరుస్తావ్? పక్కింటివాళ్లకి నీ అందం అంతా ప్రదర్శించాలనా నీ తహతహా? లేకపోతే ఈ అలంకరణంతా ఎందుకో? ఏదో పెళ్ళికెళుతూన్నట్టు! పేరంటానికి వెళ్ళడానికి అందులోనూ ఈ గేటు దాటి ఆ గేట్లో కెళ్ళడానికి తొందరెందుకు. ఇంతకీ ఆవిడగారి కొడుకూ, మొగుడూ ఇవాళ ఇంట్లోనే వున్నారా?" ఆమెను దగ్గరకు లాక్కుంటూ అన్నాడు.

లావణ్యకి దుఃఖం ముంచుకొస్తోంది. అంతకన్నా ఎక్కువ దినేష్ మీద అసహ్యం వేస్తోంది. ఛీ... ఎంత నీచంగా ఆలోచిస్తున్నాడు. పెళ్లయి సంవత్సరం కూడా దాటలేదు. ఇతను వేధించిన వేధింపులన్నీ ఒక్కదాన్నే మౌనంగా భరిస్తూ ఒస్తున్నాను. నాన్నకీ అమ్మకీ తెలిస్తే వాళ్ల గుండెలాగిపోతాయి. చెల్లెళ్ళు శరణ్యకీ, పుణ్యకీ పెళ్లిళ్లు కావని ఊరుకునేది.

"ఏంటంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావు. వీడెందుకిప్పుడు ఇంటికొచ్చాడా? అనుకుంటూ తిట్టుకుంటున్నావా?" అంటూ ఆమె బుగ్గల్ని కొరికేస్తూ, గదిలోకి తీసుకెళ్లి తలుపు గడియ పెట్టాడు. మెడమీదా, ముక్కూ చెవులూ అన్నీ కొరికి కొరికి ముద్దులు పెట్టుకున్నాడు. లావణ్య బాధతో విలవిల్లాడిపోయింది. అలా అరగంట సేపు బొమ్మని నలిపేసినట్టు నలిపి, వెళ్ళి డ్రాయింగ్ రూమ్‌లో కూర్చున్నాడు. ఒళ్ళంతా నొప్పులతో చెదిరిపోయిన జుట్టూ, చెరిగిపోయిన బొట్టుతో, అతికష్టంమీద, బాత్‌రూమ్‌లోకెళ్లి చల్లటి నీళ్ళతో మొహం కడుక్కునొచ్చింది లావణ్య. చెంపలమీద పడ్డ గంట్లు మండుతున్నాయి. తన మొహం తనకే అసహ్యం వేసింది. గడగడా గ్లాసుడు నీళ్లు తాగి, నీరసంగా మంచం మీద వాలిపోయింది. డైనింగ్ టేబుల్‌మీద వున్న ట్రేలోంచి అరటిపండూ, ఒక జాంపండూ తీసుకుని తిని, లాలీ! తలుపు గడియ వేసుకో... నేను ఆఫీసుకెళుతున్నాను. అంటూ హెచ్చరికలు చేసి వెళ్లిపోయాడు దినేష్.

తలువు గడియ వేసొచ్చి, మంచం మీద వాలి దిండు మీద తల పెట్టుకుని వెక్కి వెక్కి ఏడ్చింది లావణ్య.

పెళ్లయిన ఈ సంవత్సరం లోపల, ఎన్నిసార్లు అలా వెక్కి వెక్కి ఏడ్చిందో తనకే గుర్తులేదు.

✿ ✿ ✿

అసలు పెళ్ళిరోజు రాత్రే తను పులినోట్లో తలకాయ పెట్టిందనుకుంది. పెళ్లి చూపుల కొచ్చినప్పుడు గానీ, ఆ తరువాత ఒకటి రెండుసార్లు ఫోన్ చేసి మాట్లాడినప్పుడు కానీ, చాలా మర్యాదగా మాట్లాడాడు దినేష్. తన కళ్లంటే ఎంతో ఇష్టమన్నాడు. కళ్లనిండా నల్లగా వున్న కనురెప్పల అందాన్ని తుమ్మెద రెక్కలతో పోల్చి వర్ణించాడు. "జెర్రిపోతుల్లాంటి నీ కనుబొమలు నల్లని విల్లంబుల్లా కొంచెంగా వంగినట్టు, ఎంత బాగున్నాయో!" అన్నాడు. అలా అంటూనే, ఈ కళ్ళు ఇంకెవరిని చూసినా భరించలేను" అంటూ కళ్ళని గట్టిగా పొడిచినంత పనిచేసి, ఆ తరువాత కళ్లని ముద్దులతో నింపేశాడు మొదటిరాత్రి. మొదటి రాత్రే కాదు. ప్రతీరాత్రి అంతే?" లాలీ... నీ అందం నా సొంతం. ఎవ్వరూ నిన్ను తాక కూడదు చూడకూడదు. చివరికి నిన్ను కన్న తండ్రి అయినా సరే" అనేవాడు. అతడలా మాట్లాడుతూ వుంటే అసహ్యంగా వుండేది తనకి. ఇది ప్రేమా? పిచ్చా? అసూయా? ఏదో తెలీక తికమకపడేది.

"ఏదోలే" అని కొన్నాళ్లు సర్దుకు పోయింది. ఇంటికెవరయినా వచ్చినా, లేదా తాము ఎవరింటికైనా వెళుతున్నా, పాతవీ, పిచ్చి పిచ్చి చీరలు కట్టుకోమనేవాడు. తనకెంతో ఇష్టమయిన కాటుకని, గుడ్డతో తనే తుడిచేసే వాడు. తల్లో పూలు గనుక వుంటే, తీసి పారేసే వాడు. మళ్లీ తనొక్కడూ గదిలో వున్నప్పుడు, ఈ అలంకరణ అంతా చేసుకుని, సినిమాలో

హీరోయిన్‌లా, పక్కలోకి లాక్కునేవాడు. చాలా భాధ పడిపోయేది తను. కానీ, ఈ విషయాలు ఎవరికి చెప్పుకుంటుంది?

చివరికి కన్నతల్లితో కూడా మొరపెట్టు కోలేదు. తోబుట్టువులు తన కన్న చిన్నవాళ్లు. స్నేహితులతో పంచుకోవాలన్నా చిన్నతనంగా అనిపించేది. కక్కలేక మింగలేక సతమతమయి పోతూన్న లావణ్య, ఆ రోజు జరిగిన సంఘ టనతో పిచ్చిదానిలా అయిపోయింది. పక్కావిడ వాయనం తీసుకోమని ఎన్నిసార్లు కబురుపెట్టినా, “నేను రాకూడదు, బయటున్నాను” అని అబద్ధం చెప్పి తప్పించుకుంది.

పెళ్లికి ముందు తనకి ఎందరు స్నేహితులో? అందరూ కలిసి సినిమాలకెళ్లేవారు. షికార్ల కెళ్లేవాళ్లు. ఒకరింటికొకరు తరుచు వెళ్లి, స్నాక్స్ తింటూ, కబుర్లు చెప్పుకుంటూ నానా అల్లరీ చేసేవారు. ముఖ్యంగా వాళ్లింటికొచ్చి నప్పుడు అమ్మా, నాన్నా మరీ అందర్నీ గారం చేస్తూ జోకులు చెప్తూ, పాటలు పాడిస్తూ, ఏదో ఒకటి తినడానికి పెడ్తూ, వాళ్లు కూడా అందరితో కలిసిపోయేవారు. ఇక శరణ్యా, పుణ్యా అయితే సరేసరి. పాటలూ డాన్సులూ అన్నీను. ముగ్గురూ చదువుల్లో ఫస్టు. రూపురేఖల్లో చక్కదనాల చుక్కలు.

“నీకేంటే సుందరీ... నీ పిల్లల్ని రాకుమారుల్లాంటి వాళ్లొచ్చి లేపుకుపోతారు, కానీ కట్నం లేకుండా, వాళ్ల అందాల్ని చూసి” అనేది బామ్మా అత్తయ్య కూడా.... అమ్మ ఆ మాటలకి పొంగిపోయేది.

“కానీ దినేష్‌కి లక్ష కట్నం, ఆడబిడ్డలకి పదేసివేలు, అత్తగారికి పాతికవేలూ అడిగారు నిరంజన్‌రావుగారు. అబ్బాయి సాఫ్ట్‌వేర్ ఇంజనీరనీ, ఒక్కడే కొడుకనీ ఆశపడి సుందరీ, మోహన్‌రావులు వాళ్ళకున్న స్థలాలలో జూబ్లీహిల్స్‌లోని స్థలాన్ని అప్పటికప్పుడు మహా చౌకగా అమ్మేసి ఆ పెళ్లి చేశారు బ్రహ్మాండంగా. అదుంటే ఇప్పుడు కొన్ని కోట్లు.

విచిత్రంగా తన పెళ్ళైన ఏడాదిలోనే, మూడునెలలకొక పెళ్ళి శరణ్యదీ, పుణ్యదీ జరిగిపోయాయి. శరణ్య మొగుడు డాక్టరు ఢిల్లీలో! పుణ్య మొగుడు న్యాయవాది చెన్నైలో..! వాళ్ళ పెళ్ళిళ్ళకీ, దోమలగూడాలో వున్న స్థలం వెయ్యి గజాలనీ, సీతాఫల్ మండీలో వున్న వెయ్యి గజాలనీ అమ్మేశారు మోహన్‌రావుగారు. ఇప్పుడివన్నీ కోట్ల ఆస్తులు. మోహన్‌రావుగారికి, వాళ్లున్న విజయ్‌నగర్ కాలనీ 2 R.T యిల్లూ, అతని పెన్షన్ డబ్బులే ఆధారం.

ముగ్గురు పిల్లలు సుఖంగా కాపురాలు చేసుకుంటున్నారని మురిసిపోతున్న మోహన్ రావుగారికీ. సుందరికీ, తన బతుకు గురించి చెప్పడం ఇప్పటికీ ఇష్టం లేదు. దాదాపు సంవత్సరం పూర్తి కావొస్తున్నా లావణ్యకి తండ్రినీ చెల్లెళ్లనీ చూడాలని ఎన్నో సార్లు అనిపించినా, దినేష్ పంపకపోగా, “శరణ్య మొగుడూ, పుణ్య మొగుడూ జ్ఞాపకం వొస్తున్నారా? వాళ్లు నాకంటే బాగుంటారా?” అని ఎగతాళి చెయ్యడం, లావణ్య భరించలేకపోతోంది. మొన్ననే తెలి సింది తను గర్భవతినని. దాంతో తనకి దినేష్ లాంటి కొడుకు ఎక్కడ పుడతాడోనన్న భయం పట్టుకుని పీడిస్తోంది. ఎవ్వరికీ చెప్పలేదు. ఎక్కడికీ వెళ్ళలేదు. తెగించి అమ్మనాన్నలకు చెబితే, సర్దుకుపొమ్మని చెప్పడమో, తమ వరువు బజారుపాలు చెయ్యొద్దని బతిమాలడమో తప్ప ప్రయోజనం వుండదు. వాళ్ళననేమి లాభం? ఈ సమాజం ఇంకా మారలేదు. మహిళా సాధికారత పెరిగినా, ఉద్యోగాలూ పద వులూ దొరికినా, కొన్ని సమస్యలు అపరి ష్కృతంగానే మిగిలిపోయాయి. స్వాతంత్ర్య భారతి స్వేచ్ఛా సంరక్షణలో కూడా !

ఒకనాడు దినేష్ అన్న మాటలు తన మనసులో నిప్పులు కురిపించాయి. “ఏయ్ లాలీ ! నీ కడుపులో పెరుగుతూన్నది నా బిడ్డే కదా.... లేక.... నేనింట్లో లేన ప్పుడు నీ పాత బాయ్‌ఫ్రెండ్స్ ఎవరైనా...” ఇకిలిస్తూ అడిగాడు.

“ది...నే...ష్” భూమి బద్ద లయ్యేలా అరిచింది.

“నువ్వసలు మనిషివేనా? నువ్వు మీ నాన్నకే పుట్టావని గ్యారంటీ ఏమిటి? భార్య భర్తల మధ్య ఉండవలసింది నమ్మకం, ప్రేమా...” అంది ఆవేశంతో ఊగిపోతూ....

“ఏం వాగావే? నేను మానాన్నకే పుట్టానని గ్యారంటీ ఏమిటా?” చెంప చెళ్ళుమనిపించాడు.

లావణ్యకి కళ్ళుతిరిగి తూలిపోయింది, “యూ.... బ్రూట్...” అంటూ– అంతే రెండు చెంపలే కాదు.... వొళ్లంతా వాచిపోయింది. కనిపించినచోటల్లా కొరికిపారేశాడు. ఆ తరువాత హాయిగా నిద్రపోయాడు.

అతని బాహుబలానికి బలైపోయిన

## షహీన్ మిస్త్రీ

**టీ**నేజ్ అమ్మాయిలంతా చదువుతో, ఆటలతో స్నేహితులతో చాలా బిజీగా ఉండాల్సిన 18 ఏళ్ళ వయస్సులో, షహీన్ ఓ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుకు పునాది వేసింది. “ఆకాంక్ష” షహీన్ ఆలోచనల నుండి పుట్టిన సంస్థ. 1991వ సంవత్సరంలో కేవలం పదిమంది అనాథలైన, సరియైన చేయూత, నీడ లేనటువంటి పిల్లలతో ప్రారంభమయి నేడు ముంబాయిలో 32 కేంద్రాలతోనూ, పూనెలో 22 కేంద్రాలతోను నడుస్తున్న సంస్థ “ఆకాంక్ష”. షహీన్ ఈ పిల్లల పట్ల, వారి అభివృద్ధి పట్ల, వారి క్షేమం పట్ల చేస్తున్న కృషికి ఎన్నో అవార్డులు, రివార్డులు పొందింది.



ఆమెకున్న చదువుతో విదేశాలకు ఉన్నత అవకాశాలకు వెళ్ళకుండా, ఇక్కడ మన దేశంలోనే ఉంటూ, చదువు అనేది ఇవాళ అన్ని సమస్యలకు కూడా ఓ సుదీర్ఘ పరిష్కారంగా గ్రహించి, మురికి వాడలలో ఉన్న పిల్లలని, అనాథలని సేకరించి, చదువు చెప్పించడమే ఆమె చేస్తున్న గొప్పపని.

లాలి తోటకూరలా వేళ్లాడుతూ మంచంమీద వాలిపోయింది.

"ఊరికే అన్నాను లాలీ? నువ్వు మరీ రెచ్చిపోయావు. నీ అందానికి పిచ్చెత్తని మగాడుంటాడా అని అడిగానంతే" అంటూ ఆమె మనస్సుతో ప్రమేయం లేకుండా, శరీరంతో ఇష్టం వొచ్చినట్టు ఆడుకున్నాడు. ఆడది అబల అయ్యేది ఇటువంటి పరిస్థితుల్లోనే. అతని కండ బలం ముందు ఆమె గుండెబలం మంచుగడ్డలా కరిగిపోయి, కన్నీరు చెంపల మీదుగా జలపాతంలా ప్రవహించింది.

✿ ✿ ✿

ఆడవాళ్లు శారీరక హింసకన్నా, మానసిక హింసకి మరింత కుంగిపోతారు. మర్నాడు దినేష్ ఆఫీసుకెళ్ళగానే, గబగబా సూటుకేసు సర్దుకుని, ఇంటికి తాళం పెట్టి, తాళం చెవులు పక్కవారికిచ్చి, ఆటోలో ఏర్‌పోర్ట్‌కి బయలుదేరింది లావణ్య. కలకత్తా ఫ్లైయిట్‌కి టిక్కెట్ తీసుకుంది. తనకి నమ్మకమైన చిన్ననాటి స్నేహితురాలు కాత్యాయినితో మాట్లాడింది ఫోన్‌లో ! అంతే.... లావణ్యకి కొత్త జీవితం దొరికింది. బెనారస్ యూనివర్శిటీలో లెక్చరర్. ప్రొఫెసర్ వసంత్‌దత్‌తో వివాహం. మోడుబారి ఆకులు రాలిపోయిన చెట్టు కొత్త చిగుళ్ళతో నిగనిగలాడు తోంది. ఆ క్షణంలో ఆమె తీసుకున్న ధైర్యలక్ష్మి లాంటి నిర్ణయం, ఆమెకా జీవితాన్ని ప్రసాదించింది. మరో విధంగా నిర్ణయం తీసు కుంటే.... ఏటిపాలో.... నీటిపాలో... బజారుపాలో..... 'అదే ఆమె ప్రశ్న!'.... ఆమె జీవితమే ఆమె సమాధానం.

# తెలుసుకుందాం....

**ఈ నెల క్విజ్**

1. బంగారంకు ప్రసిద్ధి చెందిన కోలార్ గనులు ఏ రాష్ట్రంలో కలవు ?
2. రేడియోమిర్చీ ప్రోగ్రాంను ప్రారంభించింది?
3. మిరపలోకారానికి కారణమైన రసాయనం?
4. ప్రపంచ అణు నిర్వహణ సంఘం (నానో) నూతన అధ్యక్షుడు ?
5. పాక్ జలసంధి ఏఏ దేశాలమధ్య గలదు?
6. కాళ్ళతో తొక్కుతూ నడిపే బోటు 'మోక్ష'పై ప్రపంచాన్ని చుట్టి రికార్డుల్లోకి ఎక్కిన వ్యక్తి ?
7. రాజీవ్‌గాంధీ సమాధి గల ప్రదేశాన్ని ఏమని పిలుస్తారు ?
8. అమెరికా శాస్త్రవేత్తలు తాజాగా ఆవిష్కరించిన జంతు జన్యుపటం ఏది?
9. రాకెట్‌లో ఇందనంగా వాడేది ?
10. అంతరిక్షంలో ప్రయాణించిన తొలిమహిళ ?
11. ఇటీవల వార్తల్లోకి వచ్చిన శిలిబీతి పూర్తి రూపం ?
12. అమెరికాలోని లూసియానా గవర్నర్‌గా ఎన్నికైన భారతీయుడు ?

**జవాబులు**

1. కర్ణాటక
2. బి.ఎస్.ఎన్.ఎల్
3. క్యాప్ సైసిన్
4. డా॥ శ్రేయన్స్ కుమార్‌జైన్
5. భారత్ - శ్రీలంక
6. జాసన్ లూయిస్
7. శక్తిస్థల్
8. పిల్లి
9. హైడ్రాక్సిల్ టెర్మినేటెడ్ పాలీబుటాడీన్
10. వాలెంటీనా తెరిస్కోవా
11. పీపుల్స్ లివింగ్ విత్ HIV
12. బాబీజిందాల్

**హాస్యచినుకులు శీర్షికలో ప్రచురణకు ఆరోగ్యమైన హాస్యాన్ని పండించే జోకులకు ఆహ్వానం**


## శ్రీశ్రీ సాహిత్య పురస్కారం - 2007

**ఉత్తమ కథ, ఉత్తమ వ్యాసం, ఉత్తమ కవిత, ఉత్తమ మినీ కవిత**

**శ్రీశ్రీ సాహిత్యనిధి తరపున శ్రీశ్రీ సాహిత్య పురస్కారం - 2007కు రచనలు పంపండి.**

నిబంధనలు : 1. 2007 సం॥లో అచ్చయిన రచనలు మాత్రమే ప్రచురణ వివరాలతో మూడు జిరాక్సు కాపీలు పంపాలి. 2. ప్రగతిశీల రచనలు మాత్రమే పోటీకి అర్హమైనవి. 3. న్యాయనిర్ణేతలదే తుదినిర్ణయం. ఇందు నిమిత్తం ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు అనుమతి లేదు. 4. శ్రీశ్రీ సాహిత్య పురస్కారానికి ఎటువంటి నగదు బహుమతి ఉండదు. అభినందన పత్రం, జ్ఞాపిక, సత్కారం మాత్రమే ఉంటాయి. అవి శ్రీశ్రీ జయంతి సభలో ఇవ్వబడతాయి. 5. రచనలు శ్రీశ్రీ సాహిత్య నిధి చిరునామాకే పంపాలి.

**సింగంపల్లి అశోక్ కుమార్**, కన్వీనర్,

**శ్రీశ్రీ సాహిత్య నిధి,** 305, ప్రగతి టవర్స్, మారుతీనగర్, విజయవాడ-520 004.

ఫ్యాక్స్ : 0866-6697375, ఫోన్ : 0866-6617375, సెల్ : **98485 04649,** E.mail:srisri_sahityanidhi@yahoo.com